

కారు కొనేద్దాం చలో..

- జీఎస్టీ స్లాబ్‌ల మార్పుతో పెరిగిన బుకింగ్స్
- 22 తర్వాత కొనేందుకు కస్టమర్లు సిద్ధం
- ఎలక్ట్రానిక్స్ వస్తువుల విషయంలో స్తబ్ధత
- మార్కెట్‌లో క్లియరెన్స్ సేల్స్

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించడంతో కార్లు, ఎలక్ట్రానిక్, ఇతర వస్తువుల రేట్లు భారీగా తగ్గనున్నాయి. దీంతో అందరూ తమకు నచ్చినవి కొనేందుకు సిద్ధమవుతున్నారు. తగ్గే ధరలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తుండటంతో అప్పుడే కొందామని, ఇప్పుడైతే బుకింగ్ చేసుకుందామని ఫిక్సవుతున్నారు. అయితే ఇది వరకులా మార్కెట్‌లో కొనుగోలుదారుల సందడి కనిపించడం లేదు. కొత్త స్లాబుల అమలయ్యాకే చూద్దామని, మార్కెట్‌కు వెళ్లకపోవడంతో వాహనాలు, ఎలక్ట్రానిక్, ఇతర వస్తువుల కొనుగోళ్లు తగ్గిపోయాయి. 6

• నిజామాబాద్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

బుకింగ్‌లు పెరిగాయి..



• వెంకటరమణ గుప్త, వరుణ్ మోటార్స్ జీఎం

కొత్త జీఎస్టీ స్లాబ్‌లతో కార్ల ధరలు భారీగా తగ్గాయి. చిన్న, మధ్య తరగతి వారికి నూతన కారు కొనుగోలు చేయాలనే కోరిక ఉన్న వారికి కొత్త కార్ల ధరలు అందుబాటులో ఉన్నాయి. జీఎస్టీ తగ్గింపు కార్ల వ్యాపారానికి ఊతమిచ్చే అంశం. వివిధ మోడళ్లలో కార్ల ధరలు రూ.40 వేల నుంచి 60 వేల వరకు తగ్గుతున్నాయి. మా షోరూంలో బుకింగ్‌లు ఘననీయంగా పెరిగాయి. కొత్త రేట్ల ప్రకారం బుకింగ్‌లు చేసుకొని ఈనెల 22 తర్వాత వాహనాలను డెలివరీ ఇస్తున్నాం.

మసకబారుతున్న జ్ఞాపకాలు

» నేడు ప్రపంచ అల్జిమర్స్ డే

వివరాలు 7లో..





పూల పండుగ

- తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలు
- ఉట్టిపడనున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయం
- సంబురాలకు సిద్ధమైన మహిళామణులు
- నేడు ఎంగిలిపూల బతుకమ్మ
- తొమ్మిది రోజుల పాటు గౌరమ్మ ఆరాధన



బతుకమ్మ కోసం పూలను కొనుగోలు చేస్తున్న మహిళలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయంలో ప్రకృతి ఆరాధనగా బతుకమ్మను జరుపుకొంటారు. యేటా బాద్రపద అమావాస్య మొదలుకొని దుర్గాష్టమి వరకు వేడుకలు సాగుతాయి. మహిళామణులు తమ ఆడబిడ్డగా బతుకమ్మను భావించి ఆరాధిస్తారు. మొదటిరోజు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమయ్యే వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. తీరొక్క పువ్వుతో బతుకమ్మను పేర్చి అందులో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ఉంచి పూజిస్తారు. మొదటి రోజున పూలను ఒకే అంతరములో పేర్చి అందులో గౌరీ దేవతను పెట్టి పూజిస్తారు. వెయ్యి ఏళ్ల నుంచి మహిళామణులు జరుపుకునే అతి పెద్ద పండుగగా బతుకమ్మకు ప్రత్యేకత ఉంది. రుతుసంబంధమైన పండుగగా బతుకమ్మను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. తొమ్మిది రోజుల పాటు మహిళలు బతుకమ్మ వేడుకల్లో సంబురంగా పాలుపంచుకుంటారు.

నేటి నుంచి బతుకమ్మ వేడుకలు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబించే విధంగా తొమ్మిది రోజుల పాటు మహిళలు జరుపుకునే పండుగ బతుకమ్మ. మొదటి రోజున ఎంగిలిపువ్వు బతుకమ్మ పేరుతో సంబరాలు నిర్వహిస్తారు. ఈ రోజున వివిధరకాల పూలను ఒక అంతరంగా పేర్చి అందులో గౌరమ్మను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడుతారు. ఎంగిలిపువ్వు బతుకమ్మ రోజున గౌరీ దేవతకు పూజించి ఒక అంతరంతో పూలను అమర్చి పూజించడంతో పాటు నైవేద్యంగా నువ్వులు, బియ్యం పిండి

ప్రతీఏడాది బాద్రపద పెత్ర అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయి. జిల్లావ్యాప్తంగా ఆదివారం నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్నాయి. 9రోజుల పాటు మహిళలు ఈ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు. తీరొక్క పువ్వుతో బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో బతుకమ్మ ఆడనున్నారు. 9రోజులపాటు గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు వేడుకలతో బతుకమ్మ శోభ సంతరించుకుంది.

పెడతారు. రెండో రోజు అటుకుల బతుకమ్మను వివిధ రకాల పూలతో రెండు (మిగతా 8వ పేజీలో)

ఆనందోత్సహాల మధ్య బతుకమ్మ



• ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్సీ

తెలంగాణ ప్రతీ మహిళ ఈ పండుగ కోసం ఎదురు చూస్తుంది. 9రోజుల పాటు వివిధ రకాల పేర్లతో బతుకమ్మ ఆడటం సాంప్రదాయం. బతుకమ్మ వేడుకలను గుంట, పం దిరి, చల్లుడు పేర్లతో వేడుకలను జరుపుకుంటాం. పండుగ వచ్చిందంటే ఉదయం నుంచే పూలు సేక రించి సాయంత్రం బతుకమ్మను సిద్ధం చేసుకొని బతుకమ్మ ఆడటం గొప్ప అనుభూతి. చిన్ననాటి స్నేహితులు కలిసి బతుకమ్మ ఆడిన ఆటలు నేటికీ గుర్తుకువస్తాయి.

జిల్లాలో పలువురు ఎస్సైల బదిలీలు

నిజామాబాద్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ సీపీ సాయిచైతన్య శనివారం ఉత్తర్వులు జారీచేశారు. వీఆర్, ఆర్మూర్ పీఎస్‌కు అటాచ్‌గా ఉన్న టి.గోవింద్‌ను సీసీఎస్‌కు, 6వ టౌన్‌లో పనిచేస్తున్న సిలివేరి మహేష్‌ను సీసీఎస్‌కు, వీఆర్‌లో ఉన్న గంగుల మహేష్‌ను సీసీఎస్‌కు బదిలీచేశారు. భీంగల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న గురుక మహేష్‌ను 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, వీఆర్‌లో ఉన్న సామ శ్రీనివాస్‌ను రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై-2గా బదిలీచేశారు. 1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మొగులయ్యను మాక్లూర్ పీఎస్ ఎస్సై-2గా, నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఉన్న వినయ్ కుమార్‌ను ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు, వీఆర్‌లో ఉన్న సాయన్ రావును సీఎస్‌బీ నిజామాబాద్‌కు, వీఆర్‌లో ఉన్న బీబీఎస్ రాజును కలెక్టరేట్‌కు బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు ఇచ్చారు.



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

బతుకమ్మ నిమజ్జనానికి చెరువు పరిశీలన

సాలూరా, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ నేపథ్యంలో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. శనివారం మండల ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శశిభూషణ్ గ్రామపెద్దలతో కలిసి చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాటు చేయడానికి చెరువు కట్టను పరిశీలించారు. కార్యక్రమంలో సాలూర గ్రామ సెక్రెటరీ ప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ అల్లె జనార్దన్, గ్రామపెద్దలు వెంకట్ పటేల్, ఖైదాపు నాగరాజు, డిస్కో సాయిలు, పంచాయతీ సిబ్బంది విజయ్ పటేల్, క్షేత్రసహాయకుడు ఉన్నారు.



లింబాద్రి గుట్టపై సీపీ సాయి చైతన్య

శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న సీపీ

భీమ్‌గల్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన లింబాద్రి గుట్టపై గల శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు సీపీకి వివరించారు. అనంతరం సీపీని శాలువాతో సన్మానించారు.

ట్రాఫిక్ ఆటంకం కలగకుండా చూడాలి

నవంబరు 5నుంచి ప్రారంభమయ్యే లింబాద్రి గుట్ట బ్రహ్మోత్సవాలలో ట్రాఫిక్, పార్కింగ్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని స్థానిక సీఐ సత్యనారాయణగౌడ్, ఎస్ఐ సందీప్‌లను ఆదేశించారు. జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారనేది దృష్టిలో ఉంచుకొని ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు భక్తి పరవశ్యతో మొక్కులు తీర్చుకోవాలని, గర్భగుడిలో దేవుని వద్ద సెల్ఫీ తీసుకోవద్దని తెలిపారు.

రహదారుల విస్తరణ కోసం

సత్వరమే భూసేకరణ పూర్తి చేస్తాం

» కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణ చేస్తున్నామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం భూసేకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారిగా చర్చించారు. ఇందులో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణం విస్తరణ పనుల కోసం జిల్లాలో ఇప్పటికే 74హెక్టార్ల భూమికి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యిందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు స్టే కారణంగా మరో 19.3 హెక్టార్ల భూసేకరణ ప్రక్రియ నిలిచిపోయిందని ఇటీవల కోర్టు స్టే తొలగినందున సత్వరమే భూసేకరణను పూర్తి చేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డీఎఫ్‌వో వికాస్‌మీనా, బోధన్,ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్‌మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్‌డీవో రాజేంద్రకుమార్, అధికారులు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న గోవింద్

రైతులు అధైర్య పడొద్దు

- సరిపడా యూరియా అందుబాటులో ఉంది
- వెల్మల్‌లోని ఎరువుల గోదాం తనిఖీలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్

నందిపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రైతులందరికీ సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ అధైర్యపడొద్దని జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ అన్నారు. నందిపేట మండలం ఐలాపూర్ సొసైటీ పరిధిలో ఉన్న వెల్మల్‌లోని ఎరువుల గోదాంను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. స్టాకు రిజిష్టర్లను, ధరల పట్టికను పరిశీలించారు. అనంతరం రైతులు, (మిగతా 8వ పేజీలో)



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

జర్నలిస్ట్ కుటుంబానికి

పీసీసీ చీఫ్ పరామర్శ

» నారాయణ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

ఇందల్వాయి,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): ఇటీవల గుండెపోటుతో మరణించిన డిచ్‌పల్లి మండల విలేఖరి నారాయణ కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పరామర్శించారు. డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి గ్రామంలోని నారాయణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ విధేయత, కర్తవ్య నిబద్ధతతో జర్నలిజంలో కొనసాగిన నారాయణ గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూయడం బాధాకరమని విచారం వ్యక్తంచేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆయనవెంట ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్‌రెడ్డి, పీసీసీ జిల్లాకార్యదర్శి రాంభూపాల్, డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ ఉన్నారు.

- దసరాను సొమ్ము చేసుకునే పనిలో రోడ్డు రవాణా సంస్థ
- ప్రయాణికుల జేబులకు చిల్లులు
- ప్రత్యేక బస్సుల్లో టికెట్‌పై అదనంగా 50 శాతం వసూలు
- దసరా పండుగకు 388 ప్రత్యేక బస్సులు
- ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఆర్టీసీ



ఆర్టీసీకి.. పండుగే

దసరా పండుగకు సొంత ఊళ్లకు వెళ్లాలనుకునే వారికి ఆర్టీసీ షాక్ ఇవ్వనుంది. జేబుల్లో భారీగా డబ్బు ఉంటే తప్ప సొంత ఊర్లకు వెళ్లే పరిస్థితి లేకుండా టికెట్ల రేట్లను భారీగా పెంచనుంది. దసరా రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ భారీ ఎత్తున సొమ్ము చేసుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసింది. ఉన్న డబ్బులో సగం డబ్బులు టికెట్ ధరకే వెచ్చించనున్నారు. దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టికెట్ ధరను పెంచేందుకు సిద్ధమైంది. ప్రస్తుత టికెట్ ధరపై అదనంగా 50 శాతం పెంచనుంది. పెంచిన ధరలను ప్రత్యేక బస్సుల పేరుతో దండుకోనుంది.

సుభాష్‌నగర్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవులు 21వ తేదీ నుంచి కావడంతో సొంత ఊళ్లకు వెళ్లేందుకు విద్యార్థులతో పాటు ఇతరులు ప్రయాణించనున్నారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధరలు భారీగా పెరగనున్నాయి. ఈ బస్సుల్లో టికెట్ చార్జీ 50 శాతం అదనంగా వసూలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. దసరా పండుగ నేపథ్యంలో శనివారం నుంచి అక్టోబర్ 2వరకు దాదాపు 13 రోజులపాటు ఆర్టీసీ అదనపు సర్వీసులను నడిపేందుకు కార్యాచరణ రూపొందించింది. శనివారం నుంచి ప్రత్యేక బస్సులను నడపనుంది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే అదనపు చార్జీలను వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు. నిజామాబాద్ రీజియన్ నుంచి హైదరాబాద్, (మిగతా 8వ పేజీలో)

ఆర్టీసీ రీజియన్ పరిధిలో

ఉద్యోగోన్నతులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ పరిధిలో ఉద్యోగోన్నతులు కల్పిస్తూ రీజియన్ అధికారి జ్యోత్స్న ఉత్తర్వులు జారీ చేస్తూ పదోన్నతి ఉత్తర్వులను శనివారం ఉద్యోగులకు అందజేశారు. అసిస్టెంట్ డిపోట్ క్లర్క్ నుంచి ఆరుగురిని డిపోట్ క్లర్క్ పదోన్నతులు కల్పించారు. హెల్పర్ నుంచి 24 మందిని మెకానిక్‌గా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కార్యక్రమంలో పీవో పద్మజ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వరి రైతులను వెంటాడుతున్న ఎండాకు తెగులు

- వందల ఎకరాల్లో పంటకు నష్టం 7
- జిల్లాలో 4 లక్షల 37 ఎకరాల్లో వరిపంట సాగు



ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎస్ఈ

పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన

లక్ష్యాన్ని 2030 వరకు చేరుకోవాలి

» టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రవీందర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనలో భారత ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని 2030వరకు చేరుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రవీందర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని నార్త్‌బ్లాక్‌లో పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీయోజన శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడంతో విద్యుత్ అంతరాయన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. భారతప్రభుత్వం దేశంలో ఉన్న కోటి గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఒక్కో కిలోవాట్‌కు రూ.30వేల సబ్సిడీని అందిస్తోందని చెప్పారు. 3 కిలోవాట్‌లు ఆపైన వాటికి రూ.78వేల సబ్సిడీని అందిస్తోందని వివరించారు. గృహ వినియోగదారులు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణాల్లో, గ్రామాల్లో పీఎం సూర్యఘర్ (మిగతా 8వ పేజీలో)

యాదిలో..

అమ్మమ్మ ఇంటి వద్దే బతుకమ్మ ఆడేదాన్ని



బతుకమ్మ పండుగ అంటే చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉండేది. కానీ మా నాన్నవాళ్ల ఇంటి దగ్గర బతుకమ్మ ఆడేవారు కాదు. నగరంలోని కోటగల్లీలో అమ్మమ్మవాళ్ల ఇంటి వద్ద బతుకమ్మ ఆడేదాన్ని, దసరా సెలవులు వచ్చాయంటే చాలు అమ్మమ్మవాళ్ల ఇంటికి వెళ్లి అక్కడ కాలనీ వారితో బతుకమ్మ ఆడేదాన్ని. అమ్మమ్మ దగ్గరే బతుకమ్మ పేర్చడం, ఆడడం నేర్చుకున్నాను. పెళ్లైన తర్వాత కాలనీలలో ఆడుతున్నాను.

- ప్రవంతిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి

టీచర్‌గా స్కూల్ పిల్లలతో బతుకమ్మ సంబురం



మాదినిర్మల్ జిల్లా కుబీర్ మండలం నింగువా అనే చిన్న గ్రామం.తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మా గ్రామంలో జరుపుకునే వాళ్లం.బతుకమ్మ ఆడిచివరకు వెళ్లిరా బతుకమ్మ అంటూ నిమజ్జనం చేసే వా ళ్లం.ఎస్టీటీ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన సమయంలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడటం ఆనందాన్ని ఇచ్చేది. ఇప్పుడు బతుకమ్మను విధి నిర్వాహణ ఒత్తిడిలో ఆడలేకపోతున్నాను.

- సుశ్మిత, మోపాల్, ఎస్సై



బతుకమ్మ వచ్చిందంటే సంబురం...

వినాయకచవితి ఉత్సవాలు అయిపోగానే బతుకమ్మ పండుగ వస్తుందని ఎదురు చూసేవాళ్లం. ప్రతీ సంవత్స రం ఊరువాడంతా కలిసి ఎంతో ఘనంగా బతుకమ్మ వేడుకలను జరుపుకునే వాళ్లం. ఇప్పుడున్నటువంటి పదవి బాధ్యతల వల్ల సద్దుల బతుకమ్మ పండుగ రోజు మాత్రం ఎన్ని పనులు ఉన్నా ఖచ్చితంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటాను. తొమ్మిది రోజుల పాటు మహిళలకు ఈ పూల పండుగ ఎంతో గొప్ప అనుభూతిని అందిస్తుంది.

- జి.రజిత, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి



క్రైం సమాచారం

అర్ధరాత్రి అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



డోంగ్లిలో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ఆర్‌ఐ, సిబ్బంది

మద్నూర్,సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి):డోంగ్లి మండలంలో రోజు రోజుకు అక్రమ ఇసుక రవాణా హద్దులు మీరుతోంది. అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి ఆదేశాల మేరకు పోతంగల్ మంజీరా ప్రాంతం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను లింబూర్ గ్రామం వద్ద పట్టుకోవడం జరిగిందను ఆర్‌ఐ సాయిబాబా తెలిపారు. ట్రాక్టర్ యజమాని, ట్రాక్టర్ డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలను లేనందున నమ్మదగిన సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకొని మద్నూర్ పోలీస్ స్టేషన్ నందు సేఫ్ కస్టర్డ్ కొరకు ఉంచడం జరిగిందని వెల్లడించారు.

గ్యాస్ పైప్ లీకేజీతో అగ్ని ప్రమాదం



రుసేగావ్‌లో మంటలు ఆర్పుతున్న అగ్ని మాపక సిబ్బంది

మద్నూర్,సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి):మద్నూర్ మండలంలోని రుసేగావ్ గ్రామంలో నివాసపు ఇంటికి నిప్పంటుకోవడంతో రూ. 60 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు కాంబ్లే శంకర్ తెలిపారు. శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీకేజీతో అగ్నిప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది నర్సింలు వెల్లడించారు. నివాస గృహానికి మంటలు అంటుకోగానే చుట్టుపక్కల వారు మద్నూర్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు. ఇంట్లో నుంచి ఒక తులం బంగారం 15 తులాల వెండిని రికవరీ చేసి బాధితులకు అగ్నిమాపక సిబ్బంది అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హరీష్, పోలీస్ విట్టల్, రాణా ప్రతాప్ తదితరులు ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం



బర్కత్‌పుర కాలనీలో 11కేవీ వైర్లు

నవీపేట,సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న బర్కత్‌పుర కాలనీలో శనివారం తృటిలో ప్రమాదం తప్పింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బర్కత్‌పురకాలనీలో పలుఇళ్లపై ఉన్న 11కేవీ వైర్‌లలో ఒక వైర్ తెగి ఇళ్ల మీద పడింది. ఈ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. తెగిపోయిన 11కేవీ వైర్‌ను బిగించడానికి వచ్చిన విద్యుత్ సిబ్బందిని స్థానికులు అడ్డుకున్నారు. ఇళ్లపై ఉన్న 11కేవీ వైర్లను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న విద్యుత్ అధికారులు ఇళ్లపై ఉన్న 11కేవీ వైర్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. వెంటనే ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న 11కేవీ వైర్లను తొలగించాలని స్థానికులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నందకుమార్(ఫైల్)

సాలూర,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి):సాలూరమండలం హున్సా గ్రామానికి చెందిన నందకుమార్(21) అనే యువకుడు పటాన్‌చెరు వద్ద ఒక వాహనం ఢీకొని మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నందకుమార్ తన ఉద్యోగ రీత్యా వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి ముగ్గురు అక్కలు ఉండగా సంవత్సరం క్రితమే మృతుడి తండ్రి దేవయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవీపేట,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి):మండలంలోని నాగేపూర్‌కు చెందిన టి.గంగాధర్(40)అనే వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని ఎస్‌ఐ తిరుపతి తెలిపారు. ఈ నెల 17న గంగాధర్ సైకిల్‌పై గ్రామం వైపు వస్తుండగా నవీపేట నుండి బాసర వైపు వెళ్తున్న కారు వెనుక నుండి ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే అతనిని 108లోనిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి



పరామర్శిస్తున్న బీజేపీ నేతలు

బోధన్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని బికెనెల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికులు బగారే యాదు, బగారే బాలాజీ అనే ఇద్దరు యువకుడు మృతి చెందడం చాలా బాధకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని బికెనెల్లి గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను సందర్శించారు. మృతులకు చిన్న చిన్న పిల్లలు ఉన్నారని, వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్తంభాలను గ్రామ పంచాయతీ కార్మికులతో తెప్పించారని, వాస్తవంగా విద్యుత్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్ తన సొంత ఖర్చులతో తీసుకువచ్చి వారే వాటి స్తంభాలను నిలబెట్టి తగిన మరమ్మతు చేయాల్సిదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బోధన్ మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మారెడ్డి, మనోహర్, జీలకర్ర ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రాజన్న, లక్ష్మణ్, బాబు, శివశంకర్, పాల్గొన్నారు.

కారు కొనేద్దాం.. చలో...

- జీఎస్టీ స్లాబ్‌ల మార్పుతో పెరిగిన బుకింగ్స్
- 22 తర్వాత కొనేందుకు కస్టమర్లు సిద్ధం
- ఎలక్ట్రానిక్స్ వస్తువుల విషయంలో స్తబ్ధత మార్కెట్‌లో క్లియరెన్స్ సేల్స్

నిజామాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): షోరూం నిర్వాహకులు సైతం తగ్గిన రేట్లకు అనుగుణంగా బుకింగ్‌లను చేస్తూ ఈ నెల 22 తర్వాత డెలివరీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. పితృపక్షాలు ఉండటంతో మంచి రోజులు లేవన్న కారణంతో వినియోగదారులు సైతం నూతన వస్తువులను, వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఎప్పుడూ వినియోగదారులతో కలకళలాడే షో రూంలు వెలవెలబోతున్నాయి. జీఎస్టీ స్లాబ్‌లు రెండే ఉండటంతో కొత్త వస్తువులపై రేట్లు తగ్గే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. ము ఖ్యంగా రూ.15లక్షలలోపు రేటు ఉన్న కార్లు, ద్విచక్రవాహనాలు ఇతరత్ర ఎలక్ట్రానిక్ వస్తు వుల రేట్లు భారీగా తగ్గే అవకాశాలు ఉండటం తో వినియోగదారులు ఈనెల 22 తర్వాతే మార్కెట్‌కు వెళ్లామనుకుంటున్నారు. షోరూం ల నిర్వాహకులు మాత్రం కొత్త రేట్లతోనే బుకింగ్‌లు చేసుకుంటూ డెలివరీలు కూడా ఇస్తున్నారు.

కార్ల షోరూంలకు పెరిగిన బుకింగ్‌లు

కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లతో కార్ల ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి. సుజికి, టాటా, హుందాయి, మారుతి నెక్సాతో పాటు ఇతర కంపెనీల కార్ల ధరలు కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లతో తగ్గుముఖం పట్టాయి. మోడల్‌ను బట్టి గతంలో కంటే సుమారు రూ.40 నుంచి 60వేల వరకు కార్ల ధరలు తగ్గుతున్నాయి. దీంతో చిన్నకార్లు కొనాలనుకునే వినియోగదారులు నూతన కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బేస్ మోడల్ తీసుకోవాలనుకునే వారు అదే ధరలో ఇంకా మంచిది ఏదైన వస్తుందేమో నని ఆశతో చూస్తున్నారు. దీంతో కార్ల షోరూం లలో బుకింగ్‌లు పెరిగాయి. దీంతో జిల్లాలోని అన్ని కార్ల షోరూంలు వినియోగదారుల బుకింగ్‌లతో కలకలలాడుతున్నాయి.

ఎలక్ట్రానిక్ వస్తువుల విషయంలో స్పష్టత కరవు

దసరా, దీపావళి సందర్భంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు మంచి గిరాకీ ఉంటుంది. ఇప్పుడు కేంద్రం కొత్త జీఎస్టీ స్లాబ్‌లను అమలు చేయనుండటంతో ఎలక్ట్రానిక్ వస్తువుల విషయంలో ధరలు తగ్గుతాయా లేదా అన్న విషయంలో స్పష్టత రావాల్సి ఉండటంతో వినియోగదారులు కొనడం లేదు. దీంతో మార్కెట్‌లోని ఎలక్ట్రానిక్ షోరూంలు వెలవెల బోతున్నాయి. టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, వాషింగ్ మిషన్‌లు కొనుగోలు చేసే వినియోగదారులు ఈనెల 22 తర్వాత కొందామని వేచిచూస్తున్నారు. దసరా, దీపావళి పండగ సమయాలలో ఆఫర్లు ఉండే అవకాశం ఉండటంతో వినియోగదారులు ఆ సమయం వరకు వేచి చూస్తున్నారు.

మార్కెట్‌లో క్లియరెన్స్ సేల్

ఈనెల 22 నుంచి నూతన జీఎస్టీ అమలు కానుండటంతో ఇప్పటి వరకు మార్కెట్‌లో ఉన్న వస్తువులకు ధరలు తగ్గే అవకాశం ఉండటంతో వ్యాపారులు క్లియరెన్స్ సేల్ పేరుతో అమ్మకాలు చేస్తున్నారు. తమ దగ్గర ఉన్న స్టాక్‌ను వీలైనంత తొందరగా అమ్మివేయాలని క్లియరెన్స్ సేల్ పేరుతో ఆఫర్లు పెడుతున్నారు. నూతన జీఎస్టీ అమలైతే కొత్త రేట్లు వచ్చే అవకాశాలు ఉండటంతో ఎక్కువ ధరకు కొన్న వస్తువులను వీలైనంత తొందరగా అమ్మివేసేందుకు వ్యాపారులు చూస్తున్నారు. పాత ధరకు అమ్మితే నష్టం వచ్చే అవకాశాలు ఉండటంతో వ్యాపారులు వీలైతేనంత త్వరగా అమ్మకాలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

రెంజల్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కారో కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, బీజేపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, విజయ్ యాదవ్, నాగనాథ్ పటేల్, నర్సారెడ్డి, అబ్బన్న, గాండ్ల ప్రసాద్, రమణ రెడ్డి, మోహన్, రూపేష్, గణేష్, ఆదిత్య, హన్మంతు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పాఠశాలల్లోనే పౌష్టికాహారం

బోధన్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలలోని పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గోపిలక్ష్మి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో పోషణ్ పక్వాడాలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోనే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందజేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు శ్యామల, అరుంధతి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను అధికారులు నిమజ్జనం చేయాలి

బోధన్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి ఆటోనగర్ వద్ద రెండు సంవత్సరాల క్రితం షెడ్డును వేసి అందులో వినాయక విగ్రహాలను తయారు చేసి తయారీదారులు వినాయక విగ్రహాలను అమ్మడం జరిగిందన్నారు. కాని తయారీదారులు మిగిలిన విగ్రహాలను అలాగే వదిలేసి వెళ్లిపోయారన్నారు. కావున శనివారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రదేశాలను సందర్శించి విగ్రహాలను పరిశీలించి సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కార్యదర్శులు అరవింద్, పవన్ కుమార్, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి., కందికట్ల వాసు, సందీప్, గుంత గంగాధర్, గౌతం గౌడ్, సాగర్, విజయ్, అనిల్, లింగం, దీపక్, పడాల శ్రీను,కిరణ్, కళ్యాణ్ తదితరులున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

బోధన్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): వికలాంగులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని శనివారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు షేక్.నజీర్, భాను, లక్ష్మి, శ్రీనివాస్, గోపాల్ గౌడ్, రాజు, హరీష్, సాయమ్మ, లక్ష్మి, ధర్మయ్య, ప్రకాష్ పటేల్, నిర్మల, సాలూర లక్ష్మి, ఎల్లయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాలీల సీజ్

బీర్కూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాలీ ఆటోను శనివారం బీర్కూర్ పోలీసులు పట్టుకున్నారు. బరంగ్‌ఎడ్గి గ్రామంలో పలువురు ఇసుకను భారీ స్థాయిలో డంప్ చేసి ఉంచారు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, ఆటో ట్రాలీల లో ఇసుకను అక్రమ రవాణా చేస్తు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ట్రాలీ ఆటోను సీజ్ చేసి సదరు వ్యక్తి పై కేసు నమోదు చేశారు.

30ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



వేల్పూర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వేల్పూర్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): 30 సంవత్సరాలకు ముందు 1995-96 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులందరు శనివారం ఒక చోట చేరి సందడి చేశారు. ఈ అపూర్వ విద్యార్థుల కలయికకు వేల్పూర్ లోని గురడి రెడ్డి కాపు సంఘం వేదికైంది. వేల్పూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ రీత్య దూర ప్రాంతంలో సైతం స్థిరపడినప్పటికి తన చిన్ననాటి తరగతిలో చదువు అభ్య సించిన సన్నివేశాలను గుర్తు చేసు కున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగతు లైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యా యులు అశోక్, సంతోష్, రఫీ, దేవరాజ్, దేవ రెడ్డి, గడ్డం గంగారెడ్డి ఉపా ధ్యాయులకు ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మశాంతికై రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. 30వేళ్ల తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తించి ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడానికి ఆనందంగా ఉందని ఆనాటి ఉపాధ్యాయులు అన్నారు. విద్యాబోధన చేసిన గురువులు విశ్వనాథ్, వేముల సంజీవరెడ్డి, క్యాతం మురళీధర్‌రెడ్డి, పసుపుల సుదర్శన్, పడాల గంగాధర్ గౌడ్ లను శాలువ, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ కవి కంకనాల రాజేశ్వర్ వ్యవహరించారు.

పచ్చని పంటల్లో గంజాయి సాగు కలకలం

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలలో గంజాయి ఒకటి. కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉండటం వలన మత్తు పదార్థాల రవాణాకు అనుకూలంగా ఉంటుందని వాటి సరఫరాదారులు ఈ జిల్లా గుండా రాకపోకలు సాగిస్తుంటారు. మత్తు పదార్థాలైన గంజాయి, కల్లులో వినియోగించే అల్ప్రోజోలం లాంటి వాటిని ఈ ప్రాంతం గుండా రవాణా కాకుండ ఎక్సైజ్ అధికారులు గతంలో గట్టి చర్యలు తీసుకోవడంతో ఈ ప్రాంతం గుండా మత్తు పదార్థాల రవాణా ఆగిపోయింది. అయితే ఈ నెల 11న బిచ్కుంద ఎక్సైజ్ అధికారులు సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో జుక్కల్ మండలం హంగర్గ గ్రామ శివారు మారుమూల పంట చేల్లో గంజాయి సాగు చేస్తున్నారన్న సమాచారం అందడంతో దాడి చేయగా 147 గంజాయి మొక్కలు లభించాయి. దీంతో ఎక్సైజ్ అధికారులు గంజాయి పంట సాగు చేస్తున్న యజమానిపై కేసు నమోదు చేసి జైలుకు తరలించారు. ఇక దీంతో పాటుగానే వారం రోజుల కిందట పెద్ద కొడప్‌గల్ మండలం శివ్పాపూర్ గ్రామంలోని శివారులో మొక్కజొన్న అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందడటంతో ఎస్‌ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి 15 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని సంబందిత యజమానిపై కేసు నమోదు చేశారు.ఇక గతరెండు రోజుల కిందటరామారెడ్డి పోలీసులు ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో స్కూల్ తాండపై దాడి చేసి పెరట్లో సాగు చేస్తున్న 25 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

గంజాయి రవాణా, సాగు చేసిన పిడి యాక్ట్ నమోదు చేస్తాం: సీఐ

జుక్కల్ నియోజక వర్గంలో గత రెండు సంవత్సరాల కిందట నుండి గంజాయిని సాగు చేయడం గాని, రవాణా చేయడం గాని నేరమన్నారు. ఎవరైనా గంజాయిని సాగు చేసిన, రవాణా చేసిన విషయ ంలో రెండు సార్లు కేసు నమోదయితే వారిపై పిడి యాక్ట్ పెడతాం.

బీర్కూర్‌లో ద్విచక్ర వాహనంచోరీ

బీర్కూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో ఈ నెల 14న రఫీక్ అనే వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనం చోరికి గురైంది. రఫీక్ రోజు లాగే ఈ నెల 14వ తేదీన రాత్రి తన ఇంటి ముందు వాహనం నిలిపి ఉంచాడు. ఉదయం లేచే సరికి వాహనం కనబడలేదు. వాహనం దొంగలు ఎత్తుకుపోయారని గ్రహించాడు. వాహనం కోసం పలు చోట్ల వెతికాడు. ఎక్కడ వాహనం జాడ లభించలేదు. దీంతో రఫీక్ శనివారం బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వేల్పూర్ రెండో సారి ఓవరాల్ ఛాంపియన్ షిప్

వేల్పూర్, సెప్టెంబరు, 20(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలలో వేల్పూర్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు అన్ని ఈవెంట్లలో చక్కని ప్రతిభ కనబర్చి ఓవరల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం,ఎంఈవో ఉన్నారు.

మెండోరాలో ఒకరి మృతి

మెండోర,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రానికి చెందిన అక్కారం రవి (37) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుహాసిని తెలిపారు. ఈనెల 16వ తేదీన రాత్రి మద్యం సేవించి భార్యతో గొడవపడి ఆవేశంతో డీజిల్ ఒంటిపై పోసుకుని అత్మహత్యానికి పాల్పడ్డారు. చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడని ఎస్సై తెలిపారు.

అనుమతి ఉన్న మొరం తవ్వకాలను అడ్డుకోవడంపై రాస్తారోకో

కోటగిరి,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): ఆర్మీ జవాన్‌కు కేటాయించిన భూమిలో మొరం తవ్వకాలను చేపట్టేందుకు అనుమతించిన అధికారులు వెంటనే రద్దు చేయడంపై రైతుకు సంబంధించిన వ్యక్తులతో పాటు పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట రుద్రూర్, పోతంగల్ రహదారిపై శనివారం మొరం తవ్వకాలను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. పద్మరాజు అనే ఆర్మీ జవాన్‌కు ఎక్లాస్‌పూర్ శివారులో 5ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఆ భూమిలో సోలార్ ప్లాంట్ వేసే నిమిత్తమై భూమిలో మొరం తొలగించి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు సదరు వ్యక్తి మొరం తవ్వకాలకు అనుమతి తీసుకున్నారు. తవ్వకాలకు అనుమతించిన రెవెన్యూ అధికారులు తక్షణమే నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేయడంపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సలీం, వాజీద్, అబ్దుల్లా, పాల్గొన్నారు.



కోటగిరిలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

పండ్ల తోటల పరిశీలన



పిప్రిలో పూలతోటలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్

ఆర్మూర్,సెప్టెంబరు,20(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని డ్రాగన్ ఫ్రూట్ పంట, పిప్రిలోని పాలిహౌజ్‌ను శనివారం ట్రైనీ కలెక్టర్ చింగ్థియన్మావి పరిశీలించారు. పంటలు సాగుచేస్తున్న రైతులతో ట్రైనీకలెక్టర్ మాట్లాడారు. గతంలో ఏయే పంటలు వేశారు, పంట మార్పిడికి గల కారణాలను,డ్రాగన్‌ఫ్రూట్ పంట సాగుచేస్తున్న రైతు దశరత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పిప్రిలో పూల మొక్కలు సాగుచే స్తున్న ఆకు ల నవీన్‌ను పంట దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యాలను అడిగారు. ఈ సంద ర్భంగా ట్రైనీ కలెక్టర్ చింగ్థియన్మావి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటతో పాటు పూలతోటలు,పండ్ల తోటలు సాగుచేస్తే ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని అన్నారు.కొన్ని పంటలకు పెట్టుబడి ఎక్కువగా ఉన్నప్పటికి త్వరలోనే లాభాలు రైతుకు వస్తాయన్నారు.ఆమె వెంట హార్టికల్చర్ జిల్లా అధికారి బండారు శ్రీనివాస్, ఆర్మూర్ హార్టికల్చర్ అధికారి సంధ్యారాణి ఉన్నారు.

స్వస్త్ నారీ, స్వశక్తి పరివార్ ఆరోగ్య శిబిరం



ఏర్గట్లలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

ఏర్గట్ల/కోటగిరి/వేల్పూర్,సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వస్తినారిశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్‌రక్షిత తెలిపారు. ఈకా ర్యక్రమంలో ఎంపిడీవో వెంక టేశ్వర్లు, ఎంపీవో శివచరణ్, కార్యదర్శి జాకీర్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, గ్రామ కమిటీచైర్మన్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, క్యాషియర్ జంగాల శ్రీనివాస్, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్త్ నారీ, స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. 105మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్, సాయికుమార్, అలీం, ఫర్హాన్, సతీష్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి

జక్రాన్‌పల్లి,సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని నిజామాబాద్ ఏసీపీ రాజ్‌వెంకట్‌రెడ్డి అన్నారు. పడకల్‌లో జడ్పీ పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడలు శనివారం రాత్రి ముగిసాయి. ఈ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఏసీపీ రాజవెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణగా ఉంటు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల కన్వీనర్, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సురేందర్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, వ్యయమ ఉపాధ్యాయుడు శ్రీని వాస్, ఎస్సై ఎండి మలిక్ రహ్మాన్, స్థానిక నాయకులు పురుషోత్తం, శ్రీధర్, అరుణ్, రాజేశ్వర్ గౌడ్,విఠల్, పడకల్ విడిసిసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● బోధన్ ఏసీపీ శ్రీనివాస్

బోధన్/రెంజల్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శనివారం బోధన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. డీజేల వినియోగం నిషేధించబడిందన్నారు. మండప నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట నారాయణ, ఎస్సై హబీబ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.రెంజల్ ఎస్‌ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్‌ఐ చంద్రమోహన్, రెండవ ఎస్‌ఐ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కోటగిరి,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని ఎత్తొండ ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భవానీ, లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ని, భవానీ ఆదర్శ, చందూర్ సేవ, నిజామాబాద్ భూమిస్సేస్ ఐదు క్లబ్‌ల సహకారంతో ఏడు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అలివేలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శివన్నారాయణ, శ్రీధర్, రవీంద్ర బాబు, బర్ల మధుకర్, అశోక్ కుమార్, వెంకటేశ్వర్ రావు, లక్ష్మీకాంత్, వెంకట్రావ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



తాగునీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు

బోధన్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని ఖండ్‌గావ్, బికెనెల్లి, సిద్ధాపూర్ గ్రామాల ప్రజలకు తాగునీటి సరఫరా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాగునీటి సరఫరా చేసే పైపులు కొన్ని వర్షానికి కొట్టుకుపోయి, కొన్ని మరమ్మత్తులకు నోచుకుని ఉండడం వల్ల మూడు గ్రామాలకు తాగునీరు అందడం లేదు. ఈ సందర్భంగా గ్రామస్థులు తాగునీటి కోసం కల్దుర్కి గ్రామానికి వచ్చి తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో తాగునీటి సమస్య ఉండడంతో 5 కిలో మీటర్ల మేర వేరే ఊరికి వెళ్లి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అన్ని ప నులు వదులుకుని కల్దుర్కి వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తాగునీటిని అందించాలన్నారు.

● తాగునీటి సమస్యను పరిష్కరించాలి:నరేష్

తాగునీటి సమస్యను పరిష్కరించాలి. గుంతలమయమైన రోడ్లను భర్తీ చేయాలి. మూడు గ్రామాల ప్రజల తాగునీటి ఇబ్బందిని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ రావడంతో తాగునీటి సరఫరా పైప్‌లన్ని శిథిలావస్థకు చేరాయి.ఇప్పటికైన అధికారులు స్పందించి ఖండ్‌గావ్, బికెనెల్లి, సిద్ధాపూర్ గ్రామాలకు తాగునీటి సరఫరాను అందించాలి. ఇకనైన సంబందిత అధికారులు స్పందించి ప్రజలకు తాగునీరు అందించాలి.

యాదిలో..



సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడేవాళ్లం

మా చిన్నప్పుడు బతుకమ్మ ఆడేవిధానం సంప్రదాయబద్ధంగా ఉండేది. పల్లెవాతవరణం, సోదరభావం ప్రతిబింబేది. గన్నేరు, తంగేడు, బంతి, చామంతి మొదలైన పువ్వులను చిన్న, పెద్ద అనే తేడాలేకుండా తీసుకొచ్చేవాళ్లం. పూలను నవ్యంగా, క్రమంలో గోపురంలా, కొండలా పేర్చేవాళ్లం. మద్యంలో తురుము, ఆకులు, పువ్వులను పొదిగించి బతుకమ్మను అందంగా అలంకరిం బతుకమ్మ ఆడేవాళ్లం.

● ఇందుప్రియ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కామారెడ్డి



తెలంగాణ వచ్చాక బతుకమ్మకు ఆదరణ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక బతుకమ్మకు మంచి ఆదరణ వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాలలో బతుకమ్మ ఆడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఆనందించదగ్గ విషయం. ఆడవారికి బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఎక్కడలేని సంతోషం వస్తుంది. రకరకాల పూలతో బతుకమ్మలుచేసి నీటిలో వేయడంతో బ్యాక్టీరియాలు నాశనమై నీరు శుద్ధి అవుతుంది.

● విజయలక్ష్మి, డీసీహెచ్ఎస్, కామారెడ్డి



పల్లెల్లో బతుకమ్మ పండగ బాగుంటుంది

గతంలో పల్లెల్లో బతుకమ్మ పండగ వచ్చిందే చాలు ఉదయం నుంచే పంట పొలాలు, అడవుల్లోకి వెళ్లి రంగు రంగుల పూలు తెచుకొని బతుకమ్మ తయారుచేసేవాళ్లం. ప్రస్తుతం రెడీమేడ్‌కు ఎగబడుతున్నారు. అపట్లో పుట్టిళ్లు గుర్తుకొచ్చేది. ఇప్పుడు బతుకమ్మ సంబరాలు అంటే డీజే పాటలతో వీధులన్ని మారుమోగుతున్నాయి.

● ధర్మగోని లక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్, కామారెడ్డి





కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పోచారం

నవరాత్రి ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరించిన పోచారం

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటదుర్గమ్మ ఆలయంలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మహిళలకు వైద్య పరీక్షలు

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆసుపత్రిలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఉమాకాంత్ మాట్లాడుతూ.. మహిళలను సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంకల్పంతో ఉందని, ఇందులో భాగంగానే మండలంలోని మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. శనివారం ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యులు శ్రవణ్‌కుమార్, జనరల్ మెడిసిన్ వైద్యులు వెంకట సుబ్బయ్య, శ్రీనివాస్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు.



ఆలయం పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

స్వచ్ఛ బాన్సువాడ కోసం కృషి

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ బాన్సువాడ కోసం అందరం కలిసి కృషి చేద్దామని బాన్సువాడ మున్సిపల్ కమీషనర్ శ్రీహరిరాజు అన్నారు. శనివారం పట్టణంలోని అయ్యప్ప ఆలయం వెనకభాగంలో గల చెత్తాచెదారాలను సిబ్బందితో తొలగింపజేశారు. ప్రజలు కూడా స్వచ్ఛత వైపుకు అడుగులు వేయాలని సూచించారు. చెత్తా చెదారాన్ని రోడ్లపై పారవేయరాదన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టిసారించేలా చూడాలి

సదాశివనగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవుల్లో విద్యార్థులు ముందు జరిగే పరీక్షలకు సిద్ధమయ్యేలా చదువులపై దృష్టిసారించేలా తల్లిదండ్రులు చూడాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి సూచించారు. శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దసరా సెలవుల్లో విద్యార్థులు ఎస్ఏ-1 పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూడాలని, సెలవుల్లో నిండా ఉన్న చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాలుగో శనివారం సందర్భంగా నో బ్యాగ్ డే కార్యక్రమం సందర్భంగా హింది దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మసకబారుతున్న జ్ఞాపకాలు



● వృద్ధాప్యంలో వ్యక్తిత్వంపై తీవ్ర ప్రభావం

● నేడు ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 21న ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవాన్ని జరుకొంటున్నారు. అల్జీమర్స్ అనే వ్యాధి మతిమరుపును సూచిస్తుంది. ఈ వ్యాధి సాధారణంగా వృద్ధాప్యంలో కనిపించే వ్యాధి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తూ వ్యక్తుల వ్యక్తిత్వం, పరివర్తన రోజువారి సమస్యలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొదటగా చిన్న విషయాలు మర్చిపోవడం మాటలలో తడబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తర్వాత దశలో రోగి తన కుటుంబ సభ్యులను కూడా గుర్తుపట్టలేని స్థితికి చేరవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా 55 మిలియన్ మందికిపైగా డిమెన్షియాతో బాధపడుతున్నారు. వీరిలో 60-70 శాతం కేసులు అల్జిమర్స్ వల్లే వస్తున్నాయి. సెప్టెంబరు 21న ప్రపంచ అల్జిమర్స్ దినోత్సవం జరుపుకొంటున్న సందర్భంలో అల్జిమర్స్ అనే మౌనశత్రువుపై అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో మానసిక ఒత్తిడి నిరాశ, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తున్నాయి. చాలా మంది మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా వేరుగా భావిస్తారు. గత కొన్నేళ్లుగా పరిశోధనలు స్పష్టంగా చెబుతున్నాయి. ప్రస్తుతం అల్జిమర్స్‌కు నయం చేసే చికిత్స లేకపోయిన లక్షణాలను తగ్గించి ప్రగతిని నెమ్మదింపజేసే కొన్ని ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. జ్ఞాపకశక్తిని చెరిపివేస్తున్న ఈ మౌనశత్రువును అరికట్టడానికి ఆరోగ్యాన్ని రక్షించడం తప్పనిసరి అని డాక్టర్లు చెబుతున్నారు.

జీవనశైలి ఆహార అలవాట్లను మెరుగుపర్చుకోవాలి



జీవనశైలి ఆహారపు అలవాట్లను మెరుగుపర్చుకోవడం మానసిక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అత్యవసరం. జ్ఞాపకాలను కాపాడుకోవాలంటే అవగాహన, ప్రేమ, ముందస్తు సంరక్షణే ప్రధాన ఆయుధాలు.

● డాక్టర్ గౌతం, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్

మాకొద్దు..ఈ పంచాయతీ కార్యదర్శి



ఎంపీఓకు వినతిపత్రం ఇస్తున్న షైబాపూర్ గ్రామస్తులు

జుక్కల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని షైబాపూర్ పంచాయతీ కార్యదర్శి విజయ్ విధులు నిర్వహించకుండా గ్రామంలో రాజకీయం చేస్తున్నారని కొందరు గ్రామస్తులు జుక్కల్ ఎంపీఓ రాముకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి తమ గ్రామానికి వద్దని కోరారు. గతంలో గ్రామానికి చెందిన ఒకరు సమాచారం చట్టం ప్రకారం పంచాయతీ లెక్కలు ఇవ్వాలని కోరగా.. సదరు వ్యక్తిని పంచాయతీ కార్యదర్శి పంచాయతీ భవనానికి పిలిపించుకొని దురుసుగా ప్రవర్తించిట్లు గ్రామస్తులు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తూ గ్రామంలో రాజకీయాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శి విజయ్‌ని బదిలీ చేసి మరొక పంచాయతీ కార్యదర్శి నియమించాలని డిమాండ్ చేశారు.

పింఛన్‌లు పెంచాలని గ్రామపంచాయతీ ముట్టడి

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి కొత్త పింఛన్‌లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే పింఛన్‌లను పెంచి, కొత్త పింఛన్‌లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి మండల పరిధిలోని బిక్కనూరు గ్రామపంచాయతీని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం పింఛన్‌దారులు ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మారావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచుతామని చెప్పిన విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలన్నారు. లేనియెడల పింఛన్‌దారులను ఏకం చేసి రహదారులపై రాస్తారోకో, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానెయ్య, శివానందం, భూమయ్య, సాత్రి, లక్ష్మయ్య, పర్వయ్య, సాయిలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వరి రైతులను వెంటాడుతున్న ఎండాకు తెగులు

● వందల ఎకరాల్లో పంటకు నష్టం

● ఎన్నిసార్లు మందులు పిచికారి చేసిన కానరాని ఫలితం

● దిగుబడి ప్రభావం చూపుతోందని ఆందోళనలో అన్నదాతలు

● జిల్లాలో 4 లక్షల 37 ఎకరాల్లో వరిపంట సాగు

డొంకేశ్వర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలతో వానాకాలం వరి పంట సాగు చేస్తున్న రైతులకు వరి పంట నష్టాలను మిగిలిస్తుంది. ఎంతో ఆశతో వానకాలం పంటను సాగుచేస్తున్న రైతులు ప్రారంభం నుంచే తెగుళ్ల బెడద మొదలైంది. ఎన్ని రకాల మందులు పిచికారి చేసిన ఎండాకు తెగులు, మోగిపురుగు, ప్రభావం పంటకు తగ్గడం లేదు. దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంటకి సోకిన చీడపీడలను అదుపు చేసేందుకు రైతులు వేల రూపాయలు పురుగు మందుల కోసం ఖర్చు చేస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురవడం దీనికి కారణం అవుతున్నాయి. .వానకాలం పంట సాగుకు కనీసం పెట్టుబడులు కూడా వస్తాయో రావో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.



తెగులు సోకిన వరి పంట

● నాలుగు లక్షల 37 వేల ఎకరాల్లో పంట సాగు

ఈ వర్షాకాలం జిల్లావ్యాప్తంగా నాలుగు లక్షల 37 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా వరి పంటకు అధిక వర్షాలతో ఎండాకు తెగులు మోగిపురుగు ఆశించి వందల ఎకరాల్లో పంటను నాశనం చేస్తుంది. నాటు వేసిన మొదటి నుంచి వర్షాలు అంతా అంతా కురిసాయి. రాను రాను గత కొద్ది రోజుల నుంచి అధిక వర్షం కురవడంతో వరి పంటపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం వరి పొట్టదశకు ప్రారంభం కావడంతో వరి పంటకు ఆకులన్నీ ఎర్రబారుతున్నాయి. పిలకలు సరిగ్గా రావడం లేదు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంతో వరి పంటకు ఎండకు తెగులు అధికంగా సోకింది. దీంతో దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ వర్షాకాలంలో ఇంత మందులను పిచికారి చేసిన ఉధృతి అదుపులోకి రావడం లేదని రైతులే ఆశ్చర్యపోతున్నారు. నాటు వేసిన నుండి ఇప్పటి వరకు మూడు నుంచి నాలుగుసార్లు వరి పంటకు పురుగుమందులను రైతులు స్ప్రే చేస్తున్నారు. అయినా కూడా ఎండాకు తెగులు ఉధృతి అదుపులోకి రావడం లేదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఎన్ని మందులు పిచ్చికారి చేసిన అదుపులోకి రావడం లేదు

జిల్లాలో సాగవుతున్న వరి పంటకు ఎండాకు తెగులు మోగి పురుగు బెడద అధికంగా ఉంది. రైతులకు పురుగు ఉధృతికి ఏ మందులు పిచికారి చేయాలో తెలియక పురుగు మందుల యజమానులు ఇచ్చిన మందులను పిచికారి చేస్తున్నారు. అయినా కూడా ఉధృతి తగ్గకపోవడంతో మళ్లీ మళ్లీ పిచికారి చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి ఏ మందు వాడాలో చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో పురుగు మందుల దుకాణాల యజమానులకే లబ్ధి కలుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఎండాకు తెగులు మోగిపురుగు ఉధృతి మాత్రం తగ్గడం లేదని రైతులు చెబుతున్నారు.



పురుగు మందును పిచికారి చేయిస్తున్న రైతు

మూడు సార్లు మందును పిచికారీ చేశా



నాలుగు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నా. గతంలో ఎన్నడూ లేనంతగా ఎండాకు తెగులు పంటకు సోకింది. ఇప్పటికి మూడు సార్లు రసాయన మందులను పిచికారి చేశా. 20 వేల వరకు ఖర్చు అయింది. అయినా పంటకు పురుగు ఉధృతి తగ్గలేదు.

- గంగాసరం శ్రీనివాస్‌రెడ్డి, రైతు, డొంకేశ్వర్

పాము కాటుతో బాలుడి మృతి



మహమ్మద్‌నగర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): అమ్మమ్మను చూడటానికి వచ్చిన బాలుడు పాటు కాటుతో మృతిచెందిన ఘటన మహమ్మద్‌నగర్‌లో జరిగింది. వివరాలు.. మాచారెడ్డికి చెందిన గంగుల రాజమణి తన తల్లిగారిల్లు మహమ్మద్‌నగర్‌కు 10రోజుల క్రితం కుమారుడితో వచ్చింది. గత బుధవారం రాత్రి అందరూ తిని పడుకోగా గురువారం ఉదయం లేచేసరికి బాలుడు భాస్కర్ నోట్లో నుండి నురుగులు వచ్చాయి. ఇంట్లో గమనించగా పాము కనిపించింది. బాలుడిని చికిత్స నిమిత్తం బాన్సువాడకు తీసుకెళ్లారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. తండ్రి నర్సింలు ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వైద్యనిపుణుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సదాశివనగర్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ పీహెచ్‌సీలో సేవలు అందించడానికి వస్తున్న ప్రత్యేక వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి ఆస్మా అన్నారు. శనివారం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి నుండి గైనాకాలజిస్ట్ పీహెచ్‌సీలో 70మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ నెల 24న ఆర్థోపెడిక్ డా.రాకేష్ పీహెచ్‌సీకి రానున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీహెచ్‌వో నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

దారుల్లో గుంతలు.. ప్రయాణంలో చింతలు

● అవస్థలు పడుతున్న ప్రజలు ● టెండర్లు పూర్తయినా మొదలుకాని పనులు

మద్నూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా మారిన రహదారులను బీటీ రోడ్లుగా మార్చడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ టెండర్లు పూర్తయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్ల నిర్మాణం పనులు మొదలు కాకపోవడంతో గ్రామీణులు అవస్థలు పడుతున్నారు.



మద్నూర్ మండలంలోని రాచూర్ రోడ్డు పరిస్థితి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రస్తుతమున్న రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు మొదలుకాకపోవడంతో గ్రామీణులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలం రాచూరు గ్రామానికి జాతీయ రహదారి 161 నుంచి 2.7 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు విడుదల చేసింది. అలాగే డోంగ్లి మండలం మాదన్ హిప్పర్గా ఇలేగా 1.8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 2.20 కోట్లు కేటాయించింది. ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యం అధ్వాన్నంగా ఉండడంతో ప్రభుత్వం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషి వల్ల నిధులు మంజూరయ్యాయి. పనులు మాత్రం ఇంతవరకు ప్రారంభించకపోవడంపై గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు ప్రారంభించేంతవరకు గుంతలు పడి నీళ్లు నిండడంతో వాహనదారులు గుంతలు తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను



డోంగ్లి మండలం ఇలేగావ్ రోడ్డు దుస్థితి

చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

మద్నూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ మాసోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆర్‌బీఎస్‌కే వైద్యులు నాగార్జున చిన్నారులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత గర్భిణులు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణి, బాలింతలకు అపార్ ఐడీ, ప్రీస్కూల్ పిల్లలకు ఆబా ఐడీ క్రియేట్ చేయించాలని సూచించారు.



మద్నూర్ అంగన్‌వాడీలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



క్రీడాకారులతో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

అంతర్జాతీయ తైక్వాండో క్రీడాకారులతో టీపీసీసీ అధ్యక్షుడు

సుభాష్‌నగర్, నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అభినందించారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శనివారం తైక్వాండో క్రీడాకారులు కలిశారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలపాలని కోరారు. తైక్వాండో అంతర్జాతీయ మాస్టర్ హీరాలాల్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మొదటి ఏషియన్ అంతర్జాతీయ తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో నిజామాబాద్ టైమ్ స్కూల్ విద్యార్థులు పలు విభాగాల్లో బంగారు పతకాలు సాధించారని తెలిపారు. నిహాల్ పీవీ వెయిట్ విభాగంలో పూమ్సే, క్యూరగి విభాగంలో రెండు స్వర్ణ పతకాలు సాధించినట్లు తెలిపారు. సైనిక్‌చంద్ర జూనియర్ పూంసే, క్యూరేగి విభాగం రెండు బంగారు పథకాలు, ప్రణయ్‌గౌడ్ రెండు స్వర్ణలు, బాలికల విభాగంలో పంకజ పాటిల్ రెండు స్వర్ణ పతకాలు సాధించినట్లు తెలిపారు. మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన వారిలో తైక్వాండో మాస్టర్ సాకేత్, టైమ్‌స్కూల్ కరస్పాండెంట్ వినోద్‌గౌడ్, ప్రిన్సిపల్ యామిని, విద్యార్థుల తల్లిదండ్రులు సుభాష్‌చంద్ర అక్షయ, చేతన్ శృతి, రాజేష్‌గౌడ్ వీణారాణి, పాఠశాల సిబ్బంది మౌనిక, శిల్ప, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

● అథ్లెటిక్స్ పోటీల టీషర్ట్‌లను, కరపత్రాలను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఆవిష్కరించారు. నవంబర్ 8, 9వ తేదీలలో జరిగే మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా ఈ క్రీడాదుస్తులను ఆవిష్కరించారు. సయ్యద్ ఖైసర్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, ఓబీసీ అధ్యక్షుడు నరేందర్, పీసీసీ కార్యదర్శి రాంభూపాల్, తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సందర్శించారు. గ్రంథాలయంలో పలు విభాగాలను చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం పాత డీఈవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఖాళీ స్థలంలో 40 శాతం వరకు జిల్లా గ్రంథాలయ నిర్మాణానికి, 60 శాతం జిల్లా కోర్టు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు ఆదేశించారు. పాత డీఈవో కార్యాలయంలో నూతన గ్రంథాలయాన్ని నిర్మించేలా కృషిచేస్తానని అన్నారు. నాయకులు నగేష్‌రెడ్డి, రత్నాకర్, శేఖర్‌గౌడ్, విపుల్‌గౌడ్, గ్రంథాలయ సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కంజర విద్యార్థులు

మోపాల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ పోటీలకు కంజర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు గోపాలచారి తెలిపారు. శనివారం ఆ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సంగీత వాయిద్య పోటీలో 10వ తరగతి విద్యార్థి ఏ.వర్ధన్, దేశీయ బొమ్మలు ఆటలు తయారీ విభాగంలో 10వ తరగతి విద్యార్థులు షేక్ హయాజ్, కె.నవతేజ్, డ్రామా పోటీలో 9వ తరగతి విద్యార్థులు విఘ్నేష్, అన్వేష్‌కుమార్, సుప్రిత్, హర్షవర్ధన్‌లు ఎంపికయ్యారని తెలిపారు. ఆటల పోటీలు గ్రూప్ విభాగంలో అశ్విత, గీతిక, గంగోత్రి, వర్ధన్‌లు, సాంప్రదాయ కథల పోటీ విభాగంలో డి.అశ్విత, తనుజ ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. జానపద నృత్య విభాగంలో గీతిక, భవ్యశ్రీ, అమూల్య, అలేఖ్య తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. పాఠశాల నుంచి కళా ఉత్సవ్‌లో 12 విభాగాల్లో పాల్గొననున్నారని చెప్పారు.

ఐటీఐ మైదానంలో స్వచ్ఛతా హీ సేవ



పరిసరాలను శుభ్రం చేస్తున్న వాకర్స్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వర్ని రోడ్డులో గల ఐటీఐ మైదానంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. వాకర్స్ అసోసియేషన్, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మైదానంలో ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తను శుభ్రం చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ హాజరై మాట్లాడారు. అంతకుముందు వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ కమిషనర్ రవిబాబు, జోన్-3 శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహిపాల్, పాల్గొన్నారు.

● మరోవైపు పాత కలెక్టరేట్ మైదానంలో నగరపాలక సంస్థ, జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో డీవైఎస్‌వో పవన్ కుమార్ స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.



చీరను అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

దేవి మంటపాలకు చీరల పంపిణీ

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి అలంకరించే చీరలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అందజేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చీరలను మంటప నిర్వాహకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో పాటు పండుగలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్‌కుమార్, ప్రణయ్‌కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోని ప్రభుత్వాలు: సీపీఎం

నిజామాబాద్‌కల్చరల్, సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): రైతులను ఆదుకోవడంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియాను తక్కువగా అందించడంతో రైతులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అంచనా వేయకుండా రైతులను సమస్యల్లోకి నెట్టివేసే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. యూరియాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోకుండా రైతులకు సరిపడా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు పెద్దివెంకట్రాములు, శంకర్‌గౌడ్, నన్నేసాబ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ ఆగడాలను అరికట్టాలి: సీపీఐ

నిజామాబాద్‌కల్చరల్, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో గ్రామ అభివృద్ధి పేరుతో చేస్తున్న ఆగడాలను ప్రభుత్వం అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు భూమయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వీడీసీల పేర్లతో దళిత బహుజన మైనార్టీలను అనేక అవమానాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వీడీసీ ఆగడాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకొని పేదవారిని రక్షించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓమయ్య, రాజేశ్వర్, సాయాగౌడ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పోతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో బతుకమ్మలను తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కాకతీయ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంబురం

ఒక్కేసి పువ్వేసి చందమామా..

విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ పండుగ

నెట్‌వర్క్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ముందస్తుగా శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మలాడి సందడి చేశారు. సిరికొండ, ధర్పల్లి, మోపాల్, రెంజల్, కోటగిరి, నవీపేట, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి,మోర్తాడ్,ముప్కాల్, మెండోర, బోధన్, పెర్కిట్, ఆర్మూర్,మోస్రా,నవీపేట,ఇందల్వాయి, నిజామా బాద్ కల్చరల్, మెండోరా, ఆలూర్, ఆర్మూర్ టౌన్, భీమ్‌గల్ ప్రాం తాల్లో పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలతో సందడి చేశారు.



మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాలలో..



ఆర్మూర్..



ఆలూర్ పాఠశాలలో ..

అంతర్జాతీయ చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

బోధన్,సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ చట్టాలపై దేశ ప్రజలందరు అవగాహన కలిగి ఉండాలని అంతర్జాతీయ న్యాయవాది డాక్టర్ కావేరి శ్రీనివాస్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో ప్రపంచ వలస సంక్షోభంపై పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ న్యాయవాది కావేరి శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు అవలంబిస్తున్న విధానాలపై వివరించారు. ట్రంప్ బార్డర్ దాటినా ప్రతి ఒక్కరిపై గుర్రుగా ఉన్నారని మన భారతీయులు టార్గెట్ కాదని వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాల వల్ల వివిధ సమీకరణాల వల్ల



మాట్లాడుతున్న కావేరి శ్రీనివాస్

భారత దేశంతో పాటు ఇతర దేశస్థుల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇతర దేశాల్లో ఉద్యోగాలు సంక్షోభంలో పడే అవకాశం ఉందన్నారు. హెచ్‌వన్‌బీ వీసా లక్ష డాలర్లు, అమెరికా లక్ష డాలర్లు ఫీజు చెల్లించి ఇండియన్ 89లక్షలు చెల్లించి హెచ్‌వన్‌బీ వీసా తీసుకోవాలని అనడం చాలా బాధకరమన్నారు. అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న మన దేశంతో పాటు ఇతర దేశస్థుల ఉద్యోగాలు ఈ నెల 21వ తేది గడువులోపు అమెరికాకు రావాలని ఆలస్యంగా వచ్చిన వారు లక్ష అమెరికన్ డాలర్లు చెల్లించాలని అనడం సరికాదన్నారు. అమెరికాలో మన దేశస్థులు అనేక మంది ఉన్నారని ప్రతి ఒక్కరు అంతర్జాతీయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అమెరికాపై మోజు పెంచుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో సరికాదన్నారు. అనంతరం బోధన్ పట్టణంలోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. విదేశీ విద్యపై పలు సూచనలు చేశారు. విదేశాలలో విద్యార్థులు న్యాయపరమైన సమస్యలపై విలువైన సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ బిజినెస్ మేన్, ఎన్‌ఆర్‌ఐ అక్కపాల్ ఉత్తమ్, పట్టణ ప్రముఖులు సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను స్వగ్రామాలకు తీసుకెళ్తున్న తండ్రి



బస్సుకోసం వేచి ఉన్న విద్యార్థులు

సెలవులొచ్చేశాయ్..

» ఇంటిబాట పట్టిన విద్యార్థులు

పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో హాస్టల్ విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఉదయం నుండి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల హాస్టళ్లతో పాటు గురుకుల, కస్తూర్బా, సంక్షేమ హాస్టళ్లకు చేరుకొని తమ పిల్లలను సొంత ఊర్లకు తీసుకెళ్లేందుకు వచ్చారు. విద్యార్థులు ఊర్లకు వెళ్లేందుకు ఒకేసారి బస్టాండ్‌కు రావడంతో బస్టాండ్ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. బస్సులో సీట్ల కోసం ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.





బస్టాండ్‌కు వెళ్తున్న విద్యార్థులు



బస్టాండ్‌కు చేరుకున్న విద్యార్థులు



లగేజీని మోస్తున్న తల్లిదండ్రులు



బస్సు సీట్ల కోసం విద్యార్థుల ఆరటం

మోడల్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

సిరికొండ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండల కేంద్రంలోగల సీఎంసీ ఆదర్శ పాఠశాల, కళాశాలలో శనివారం నాడు ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రిన్సిపల్ గడ్డం రాజేష్‌రెడ్డి మొదట సరస్వతీ మాతా చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశించిన 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. ఆదర్శ పాఠశాల, కళాశాలలో విద్యార్థుల కోసం ఎన్నో సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఏ కార్పొరేట్ కళాశాలలో లేని విధంగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో కాన్ అకాడమి తరగతులను పిజిక్స్ వారి సహకారంతో ఐఐటి, జేఈఈ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సావిత్రి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

ఇందల్వాయి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, సాయికిరణ్, వినీల్, శ్రవణ్, రాజ్, పాల్గొన్నారు.

పితృదేవతలను ఆరాధించే పెత్ర అమావాస్య

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పితృదేవతలను ఆరాధించే పెత్ర అమావాస్యను ఆదివారం జరుపుకోనున్నారు. బాద్రపద అమావాస్య రోజున పితృదేవతలకు ప్రీతికరమైన రోజు అని శాస్త్రం చెబుతుంది. బాద్రపద పౌర్ణమి తర్వాత 15 రోజుల పాటు పితృపక్షాలను నిర్వహిస్తారు. ఈరోజులలో పితృదేవతలను ఆరాధించడం వల్ల దోషాలు తొలగిపోవడంతో పాటు చనిపోయిన పితృదేవతలు స్వర్గానికి చేరుకుంటారని విశ్వసిస్తారు.

దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

పెర్కిట్, సెప్టెంబరు, 20(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఆర్మూర్ డిపో ఆధ్వర్యంలో దసరా పండుగకు, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని డిపో మేనేజర్ రవికుమార్ తెలిపారు. ఈనెల 26వ తేదీన 8 ప్రత్యేక బస్సులు హైదరాబాద్‌కు , 27 నాడు 13 బస్సులు, 28న 12 ప్రత్యేక బస్సులు, 29న 8, సర్వీస్‌లు, 30 నాడు 8బస్సులు, అక్టోబర్ 1వ తేదీన 8 బస్సులు, 2వ తేదీన 2 ప్రత్యేక బస్సులను మొత్తం 66బస్సులను హైదరాబాద్‌తో పాటు దూర ప్రాంతాలకు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం

భీమ్‌గల్ రూరల్, సెప్టెంబరు, 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మెండోరలో మండల ప్రజా పరిషత్ నిధులు రూ. 75వేలతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్‌ని శనివారం ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ప్రారంభించారు. మెండోరా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలకు నీటి ఇబ్బందులు ఉన్నా యని చెప్పిన విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని ఈ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ప్రశాంత్, గ్రామ నాయకులు రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారిణి కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రెండు పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆర్థిక మద్దతు పథకంలో రాష్ట్రంలో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్న వారు, అనాథ మహిళల కొరకు 50వేల ఆర్థిక సహాయం అందించనుందని తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన మైనార్టీల సంక్షేమం ఉన్నతి కోసం ఫకీర్, దూదేకుల, ఇతర దుర్బల వెనుకబడిన మైనార్టీ వర్గాలకు మోపెడ్స్, బైక్స్ ఈబైక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు తమ ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణపత్రం, కులధృవీకరణ పత్రం జత చేయాలన్నారు. దరఖాస్తుదారుని వయస్సు 21-50 సంవత్సరాల లోపు కలిగి ఉండాలన్నారు. ఈ రెండు పథకాల కొరకు అర్హత కలిగిన దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని కోరారు. దరఖాస్తులు సమర్పించడానికి అక్టోబర్ 6 చివరి తేదీ అన్నారు. మిగతా వివరాల కోసం జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ 221 నూతన కలెక్టరేట్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

మోపాల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముదక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్‌ను నిర్వాహకులు బాలకృష్ణ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దేవిక, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

తన చివరి జీవితం వరకు బీఆర్ఎస్ అన్నారు

● బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు శ్రీనివాసరావు

వర్ని, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రారంభంకు వచ్చిన పుడు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన చివరి జీవితం వరకు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటానని వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణంచేసి చివరకు కాంగ్రెస్ పార్టీలకి చేరారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు విమర్శించారు. దేవుడి మీద ప్రమాణం చేసి కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన పోచారం ప్రజల్లో ఎక్కడ విలువలు కాపాడుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఇకపై బాజిరెడ్డి గోవర్ధన్, ప్రశాంత్‌రెడ్డిలాంటి సీనియర్‌లపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని భాస్కర్‌రెడ్డిని హెచ్చరించారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు అంజిరెడ్డి, వల్లెపల్లి శ్రీనివాస్‌రావు, ప్రసూన్‌రెడ్డి, గంగప్ప, మాధవరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంగా హిందూ సమాజాన్ని నిర్మాణం చేయాలి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి):సమాజంలో రోజురోజుకి అనైక్యతతో నష్టపోతున్నామని సంఘటితంగా హిందూ సమాజాన్ని నిర్మాణం చేసుకున్నప్పుడే అభివృద్ధి వైపు పయనిస్తామని రాష్ట్రీయ స్వయం సేవక్ ఇందూరు విభాగ్ ప్రచారక్ వెంకట శివకుమార్ అన్నారు. శనివారం రాష్ట్రీయ స్వయం సేవక్ వందేళ్ల, దసరా ఉత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రీనగర్‌లోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. సమాజంలో సామరస్య భావనను నిర్మాణం చేసి హిందువులందరిని ఒకే కుటుంబంగా భావించే వాతావరణాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర సహ కార్యవాహ సమిత్‌కుమార్, విశ్వవికాస్ పాఠశాల కరస్పాండెంట్ అప్పారావు, ఉప నగర కార్యవాహులు భార్గవ్, రామకృష్ణ, భువనేశ్వర్, జగదీష్, ప్రసాద్, రాష్ట్రీయ స్వయంసేవక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అటవిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

మోపాల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి):మోపాల్ మండలంలోని కులాస్‌పూర్ తాండా అటవీ ప్రాంతంలో అటవిని చదును చేస్తున్న వ్యక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. శనివారం సాయంత్రం ప్రాంతంలో అటవీ ప్రాంతాన్ని చదును చేస్తున్నారన్న సమాచారంతో కులాస్‌పూర్‌కు చేరుకున్న అటవీశాఖ అధికారులు ఆక్రమణను అడ్డుకున్నారు. ఆ ప్రాంతంలో అటవిని చదును చేయకుండా ఉండేలా కందకాలను తవ్వారు. కొద్దిసేపు పోలీసులకు, కులాస్పూర్ తాండా వాసులకు వాగ్వాదం చోటుచేసుకోవడంతో పోలీసులు చేరుకొని గొడవను సర్దుమనిగించారు. అటవీ ప్రాంతాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అటవీ శాఖ అధికారిణి రాధిక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మోపాల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్‌టీచింగ్ వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు 26వేలు అమలు చేయాలని టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం మోపాల్ మండల కేంద్రంలో వేతనాల పెంపుకై ఈనెల 22న జరిగే ఛలో ఎస్‌పీడీ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సుమలత, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

ఆర్మూర్ టౌన్, సెప్టెంబరు20, (ఆంధ్రజ్యోతి) : గత ఐదు దశాబ్దాలుగా సబ్జాలో ఉన్న పోడు భూములన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. దేవరాం అన్నారు.మోదీ సర్కారు ఇచ్చి హామీలను తుంగలో తొక్కారని రైతాంగానికి వ్యతిరేకంగా విధానాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, సాయిలు, ఇస్తారి, రమేష్ ఉన్నారు.

పూల పండుగ

(5వ పేజీ తరువాయి)

అంతరాలుగా పేర్చి అటుకులు, బెల్లం, సప్పడి పప్పును నైవేద్యంగా సమర్పించుకుంటారు. మూడో రోజు పూలను మూడు అంతరాలుగా పేర్చి గౌరమ్మను పూజించి ముద్దపప్పు, పాలు, బెల్లంతో తయారుచేసిన నైవేద్యాన్ని సమర్పించుకుంటారు. నాల్గో రోజు నాన బెట్టిన బియ్యం బతుకమ్మ పేరుతో నాలుగు అంతరాలలో వివిధరకాల పూలను అమర్చి పూజించి నానబెట్టిన బియ్యం, పాలు,బెల్లంతో తయారుచేసిన నైవేద్యాన్ని పెడతారు. ఐదో రోజు వివిధ రకాల పూలను ఐదు అంతరాలుగా పెట్టి బతుకమ్మలో ముఖ్యమైన ఘట్టంగా అట్ల నైవేద్యం పెడుతూ అట్ల బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తారు. ఆరవ రోజున అలిగే బతుకమ్మను వివిధ రకాల పూలతో ఆరు అంతరాలలో ఉంచి ఎలాంటి నైవేద్యం పెట్టకుండా వేడుకలను నిర్వహిస్తారు. ఏడో రోజు వేపకాయ బతుకమ్మ పేరుతో బియ్యం పిండిని వేయించి వేయిపండ్లుగా నైవేద్యంగా సమర్పిస్తు ఆరు అంతరాల్లో బతుకమ్మను పేర్చి జరుపుకుంటారు. వెన్నముద్ద బతుకమ్మ పేరుతో ఎనిమిదో రోజు వివిధరకాల పూలను ఎనిమిది అంతరాలుగా పేర్చి నువ్వులు, వెన్న, నెయ్యి, బెల్లంతో కలిపిన నైవేద్యంగా సమర్పించుకొని బతుకమ్మ ఆడుతారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మ పండుగ నాడు ఐదు రకాల సద్దులను తయారు చేసి తొమ్మిది అంతరాలుగా బతుకమ్మను తయారు చేసి పూజిస్తారు.

ఆర్టీసీకి.. పండుగే!

(5వ పేజీ తరువాయి)

విజయవాడ, వింజనూరు, కనిగిరి, కర్నాటకలోని కొన్ని ప్రాంతాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది. పండగ ముగిసాక తిరుగు ప్రయాణం కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లను చేసింది.

దసరా పండగకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

దసరా పండగకు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనుంది. నిజామాబాద్ రీజియన్ వ్యాప్తంగా 388 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. శనివారం 265బస్సులను నడుపుతుండగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోజువారిగా బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు. 26, 27, 28 తేదీలలో వీటితోపాటు అదనంగా 60బస్సులను పెంచనున్నారు. మొత్తంగా 388 బస్సులను పండగ కోసం నడపనున్నారు. ఇందులో కామారెడ్డి డిపో నుంచి అత్యధికంగా 88బస్సులను నడపనుండగా, బాన్సువాడ నుంచి 55, ఆర్మూర్ - 57 బస్సులు, బోధన్ - 57 బస్సులు, నిజామాబాద్ 1 డిపో - 57 బస్సులు, నిజామాబాద్ -2 డిపో నుంచి 38బస్సులు అదనంగా నడపున్నారు. ప్రత్యేక బస్సుల్లో ఆర్టీసీ యాజమాన్యం అధనంగా బస్ చార్జీలను వసూలు చేయనుంది. టికెట్ చార్జీపై 50శాతం పెంచి వసూలు చేయనుంది. దీంతో ప్రయాణికుల జేబులకు చిల్లులు పడనున్నాయి. రూ.100 టికెట్ ధర ఉంటే అదనంగా రూ.50 కలిపి రూ.150 చెల్లించాల్సి ఉంటుంది.

ఆర్టీసీ బస్సులలో ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం

ఆర్టీసీ యాజమాన్యం పండగ కోసం ప్రత్యేక బస్సులు నడుపుతుంది. నిజామాబాద్ రీజియన్‌లోని 36బస్సులలో ఆర్టీసీ సంస్థ ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. రాజధాని, సూపర్ లగ్జరి బస్సులలో ఆన్‌లైన్ రిజర్వేషన్ కల్పిస్తోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకుని బస్సులో ప్రయాణించే వెసులుబాటును కల్పించింది. ప్రతిరోజు సుమారు 36బస్సులలో ఆన్‌లైన్ రిజర్వేషన్ అవకాశాన్ని కల్పించింది. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి ఇంకా బస్సులు పెంచే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఆర్టీసీ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన లక్ష్యాన్ని 2030 వరకు చేరుకోవాలి

(5వ పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన ఏఈ, ఏడీ, సబ్ ఇంజనీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ భారతి, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, నరేంద్ర కుమార్, వెంకటసుబ్బయ్య, నిజామాబాద్ టెక్నికల్ డీఈ అల్గాపూర్ రమేష్, ఆపరేషన్ డీఈ ఎం శ్రీనివాసరావు, పీవో పోశెట్టి, ఏడీఈలు తోట రాజశేఖర్, అశోక్, చంద్రశేఖర్, ప్రసాద్ రెడ్డి, బాలేష్, ఏఈలు నాగేష్, బాబశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు సరిపోయేంత యూరియా ఉంది.. రైతులు అధైర్యపడొద్దు

● జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్

ఆలూర్, సెప్టెంబరు, 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సరిపడా యూరియా ఉందని రైతులు ఎవరు అధైర్యపడొద్దని జిల్లా వ్యవసాయాధికారి మేకల గోవింద్ అన్నారు. ఆలూర్ మండల వ్యాప్తంగా యూరియా ఎరువు సమృద్ధిగా నిల్వలో ఉందని, అవసమైన ప్రతీ రైతుకు అందుబాటులోకి వస్తుందని హామి ఇచ్చారు. శనివారం జిల్లా వ్యవసాయాధికారి, ఆలూర్ మండలంలోని కల్లెడ గ్రామంలో గోదాములను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని రైతులు యూరియాను అధికంగా వాడడం వల్ల భూమి సారశక్తి తగ్గి, పంటలకు నష్టం కలగొచ్చు. అందువల్ల యూరియాను సక్రమంగా మాత్రమే వాడాలి అని సూచించారు. అలాగే నానో యూరియా వాడకం ద్వారా తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా డీసీసీ జనరల్ సెక్రటరీ డేగ పోశెట్టి మాట్లాడుతూ కల్లెడ గ్రామానికి రైతు వేదికను మంజూరు చేయాలని కోరగా దీనికి జిల్లా వ్యవసాయాధికారి స్పందిస్తు త్వరలోనే కల్లెడ గ్రామానికి రైతు వేదికను మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ మండల వ్యవసాయాధికారి రాంబాబు, నిజామాబాద్ జిల్లా డీసీసీ సెక్రటరీ డేగ పోశెట్టి, నిలగిరి శ్రీనివాస్, రమేష్, మహేష్, శివ, ధర్మయ్య, కృష్ణ, విఠల్, శ్రీను, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

దేవి : భద్రకాళి (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మిరాయి (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : జాలీఎల్ఎల్‌బి-3 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : కిష్కింధపురి (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్ర్కీన్-1 : ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు (11.00)
: మిరాయి (1.35, 4.35, 7.35, 10.35)
స్ర్కీన్-2 : భద్రకాళి (10.50): కిష్కింధపురి (1.40, 7.30)
: జాలీఎల్ఎల్‌బీ-3 (హిందీ) (4.30, 10.30)
స్ర్కీన్-3 : మిరాయి (11.00): జాలీఎల్ఎల్‌బీ-3 (హిందీ) (1.55)
: లిటిల్ హార్ట్స్ (4.45): భద్రకాళి (7.30): మత్తు రా (10.30)

పీవీఆర్ మల్టీఫ్లెక్స్ (వేణుమాల్)

స్ర్కీన్-1 : జాలీ ఎల్ఎల్‌బీ-3 (హిందీ) (10.00)
: మిరాయి (1.15, 7.25, 10.50): కిష్కింధపూరి (4.40)
స్ర్కీన్-2 : మిరాయి (10.10, 4.05)
ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు (1.35)
: జాలీ ఎల్ఎల్‌బీ-3 (హిందీ) (7.30, 10.40)
స్ర్కీన్-3 : లిటిల్ హార్ట్స్ (12.45, 7.55) : డెమన్ స్లయర్ (ఇంగ్లీష్) (3.30)
: బ్యూటీ (10.40)
స్ర్కీన్-4 : టన్నెల్ (10.50) : దక్ష (1.40)
: జాలీ ఎల్ఎల్‌బీ-3 (హిందీ) (4.00)
: భద్రకాళి (7.15)
: కిష్కింధపురి (10.35)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,15,800	రూ.1,07,000	రూ.1370

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285

